# కాంగ్రెస్‌కు అవకాశం వస్తే రాష్ట్రం అధోగతే

- బీఆర్ఎస్ నల్లగొండ అభ్యర్థి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి
- మాడ్గులపల్లి, తిప్పర్తి, నల్లగొండలలో ప్రచారం


తిప్పర్తి : ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, పక్కన మాజీ జడ్పీసీ తండు సైదులు గౌడ్

మాడ్గులపల్లి, నవంబర్ 27: రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అధోగతి పాలవుతుందని, కరెంట్‌తోపాటు రైతుబంధు, రైతు బీమా, పింఛన్ పథకాలు ఆగిపోతాయని బీఆర్ఎస్ నల్లగొండ అభ్యర్థి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను మూడో సారి అధికారంలోకి తీసుకొస్తాయని అన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు అధిక సంఖ్యలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన రోడ్ షోలో ఆయన మాట్లాడుతూ 50 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ నాయకులు దేశానికి, రాష్ట్రానికి చేసిందేమి లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మూడో సారి అధికారంలోకి వస్తే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తండు సైదులుగౌడ్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కొండలు, మాజీ ఎంపీటీసీ రేణుకానరేందర్‌రెడ్డి, నాయకులు వెన్న శ్రవణ్‌రెడ్డి, గాదె వివేక్‌రెడ్డి, దర్శనం రాంబాబు, జూపూడి స్టాలిన్, మధుశంకర్, లక్ష్మయ్య, కరుణాకర్ పాల్గొన్నారు.

## అభివృద్ధి చేశా ఆశీర్వదించండి

తిప్పర్తి, నవంబర్ 27 : తిప్పర్తి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశా.. మళ్లీ ఆశీర్వదించి గెలిపిస్తే మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ నల్లగొండ అభ్యర్థి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని తానేదార్‌పల్లి, కంకణాలపల్లి, కాశీవారిగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదేండ్లుగా కనిపించని నాయకులు మళ్లీ డబ్బులతో వచ్చి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని, వారి మాయ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. రైతుల ఖాతాల్లో నేడో, రేపో రైతు బంధు డబ్బులు పడాల్సింది. కానీ కాంగ్రెస్ కుట్రలతో రైతు బంధును ఆపేసి రైతుల నోటికాడి అన్నం గుంజుకున్నారన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే కాశీవారి గూడేన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తండు సైదులు గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, సర్పంచ్ కొన జానయ్య, నాయకులు లొడంగి గోవర్ధన్, వి.నాగేశ్వర్‌రావు, కందుల లక్ష్మయ్య, ఎస్ కే కరీం పాషా, ఎస్ కే కలీం, జానయ్య, పురుషోత్తం పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిక

సీపీఎం వెంకటాద్రిపాలెం గ్రామ ఉపసర్పంచ్ కాసారపు మంగమ్మ తోపాటు ఐదు కుటుంబాలు సోమవారం తిప్పర్తిలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

నల్లగొండ : మండలంలోని దోమలపల్లికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు సోమవారం బీఆర్ఎస్ నల్లగొండ మండలాధ్యక్షుడు దేప వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కంభంపాటి నగేశ్, నూకల లింగస్వామి, కంభంపాటి రమేశ్, అక్కెనపల్లి సైదులు, శంకర్, గురిజాల శివ, ప్రవీణ్, భీమనపల్లి సురేశ్, నూకల శంకర్‌లతో పాటు పెద్ద సంఖ్యంలో బీఆర్ఎస్‌లో చేరారు.

## ప్రజలే నా నమ్మకం.. నా ధైర్యం

నల్లగొండ : నల్లగొండ పట్టణంలోని 32వ వార్డు లోఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సోమవారం రాత్రి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌కు మరోసారి అధికారం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు లేకున్నా ప్రజలే నా నమ్మకం..నా ధైర్యమని ఎవరెన్ని కుట్రలు చేసినా ఈ నల్లగొండను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. 20 ఏండ్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉండి నల్లగొండకు ఐటీ హబ్, బత్తాయి మార్కెట్, మెడికల్ కళాశాల తెస్తానని ఎందుకు తీసుకోని రాలేదని కోమటిరెడ్డిని ఉద్దేశించి విమర్శలు చేశారు. కార్యక్రమంలో చెరుకు సువాస్, బోనగిరి దేవేందర్, కవిత తదితరులు పాల్గొన్నారు.


మాడ్గులపల్లిలో ప్రచారానికి హాజరైన ప్రజలు

# ప్రజలంతా బీఆర్ఎస్ వైపే..

- మరో అవకాశమిస్తే.. అభివృద్ధి పనులు పూర్తి చేస్తా
- నల్లగొండ సీఎం కేసీఆర్ దత్తతలోనే ఉన్నదన్న విషయం మర్చిపోవద్దు
- బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్ట్ పూర్తి చేసి నల్లగొండ మండలానికి సాగు నీరిస్తా
- నమస్తే తెలంగాణతో బీఆర్ఎస్ నల్లగొండ అభ్యర్థి ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి


నమస్తే తెలంగాణతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ, నవంబర్ 27: నల్లగొండ అభివృద్ధికి ఐదేండ్లుగా అహర్నిశలు కృషి చేస్తున్నా.. సీఎం కేసీఆర్ సహకారంతో ఒక్క పట్టణాభివృద్ధికే రూ. 1,400 కోట్లతో అభివృద్ధి చేస్తున్నా. నియోజకవర్గం ప్రజలు మరోసారి నాకు అవకాశం కల్పించి ఆశీర్వదించి గెలిపిస్తే రెండేండ్లలో నల్లగొండ రూపురేఖలు మార్చుతానని బీఆర్ఎస్ నల్లగొండ అభ్యర్థి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి కోరారు. నల్లగొండలో ఇప్పటికే రూ.600కోట్లు పనులు పూర్తి కాగా మరో రూ.800 కోట్లు పనులు జరుగుతున్నాయని, అయితే సీఎం కేసీఆర్ నల్లగొండ దత్తత ఇంకా పూర్తి కాలేదు, ప్రజలు ఆలోచన చేసి నాకు మరో అవకాశం కల్పించాలని కోరారు. నమస్తే తెలంగాణతో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి చెప్పిన అంశాలు ఆయన మాటల్లోనే..

### నల్లగొండలో అభివృద్ధి పనులు ఆగిపోతాయి

నల్లగొండ అభివృద్ధికి నేను కట్టుబడి ఉన్నాను. సీఎం సహకారంతో రూ.1,400 కోట్లు తీసుకొచ్చాను. అందులో ఇప్పటి వరకు రూ.600 కోట్ల పనులు పూర్తి కాగా మరో రూ.800 కోట్ల పనులు జరుగుతున్నాయి.వీటితో పాటు మరికొన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయాల్సి ఉన్నందున ప్రజలు మరో అవకాశం ఇవ్వాలని కోరుతున్నా. నేను గెలువకపోతే ఈ పనులు ఆగిపోతాయి. వాటి గురించి ఎవ్వరూ కూడా పట్టించుకోరు. ఇప్పటి వరకు రూ.90 కోట్లతో చేపట్టిన ఐటీ టవర్, బీట్ మార్కెట్‌లో రూ.8.05 కోట్లతో ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్, మర్రిగూడ బైపాస్ నుంచి క్లాక్ టవర్ వరకు పనులు పూర్తి కాగా ఇంకా రూ.275 కోట్లు మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతుంది. వీటితో పాటు ఇంకా ఎన్నో పనులు చేయాల్సి ఉన్నందున ప్రజలు ఆలోచన చేసి మరో సారి అవకాశం కల్పిస్తే ఈ పనులు పూర్తి చేస్తా.

### నల్లగొండ అభివృద్ధి బాధ్యత నాది

మరోసారి నన్ను గెలిపించండి. నల్లగొండను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తా. కరోనా వల్ల నల్లగొండ అభివృద్ధి ఆలస్యం కావడంతో ప్రస్తుతం చేపట్టిన పనులు ప్రగతిలోనే ఉన్నాయి. అవి పూర్తి కావాలంటే మరోసారి రాష్ట్రంలో బీఆర్ఎస్ రావడంతో పాటు నల్లగొండలో నేను గెలవాల్సి ఉంది. నల్లగొండ ఇంకా నా దత్తతలోనే ఉందని సీఎం అన్న మాటలతో నల్లగొండ ప్రజలు నాకు మద్దతు ఇస్తున్నారు. ఇక్కడికి వెళ్లిన ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు.

### సబ్బండ వర్గాల నుంచి మద్దతు

పదవులు కట్టబెట్టిన బీఆర్ఎస్‌కు వెన్నుపోటు పొడిచి కరెన్సీపై ఉన్న మమకారంతో లీడర్లు పార్టీలు మారినప్పటికీ ప్రజలంతా నా వెంటే ఉన్నామని రావడం సంతోషంగా ఉంది. నాయకులు పార్టీ మారిన దగ్గర నుంచి రోజు రోజుకూ నల్లగొండ నియోజక వర్గంలో బీఆర్ఎస్‌కు మద్దతు పెరుగుతున్నది. సీఎం కేసీఆర్ పాలనే రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని ఉద్యమ నాయకుడిగా ఆయనైతేనే రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని పట్టించుకుంటారని కుల సంఘాలతో పాటు మేధావి వర్గాలు ఆలోచన చేస్తున్నాయి. అందులో భాగంగానే నాకు టీఎస్ఎమ్మార్పీఎస్‌తో పాటు మాలల జేఏసీ, ముస్లిం వర్గాల ఉద్భవించిన ఎంఐఎం కూడా మద్దతు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇక బీసీ కులాలు పూర్తిగా బీఆర్ఎస్ వెంటే ఉంటాయి అనేది అందరికి తెలిసిన విషయమే. వీళ్ల అందరి మద్దతు ఉండడంతో పాటు చేసిన అభివృద్ధి ప్రజల ముందు కనిపిస్తుంది.

## చేనేత కార్మికుల సంక్షేమానికి బీఆర్ఎస్ కృషి : ఎమ్మెల్యే కంచర్ల

- భూపాల్‌రెడ్డికి మద్దతుగా పద్మశాలీల ఏకగ్రీవ తీర్మానం

నల్లగొండ రూరల్, నవంబర్ 27: చేనేత కార్మికుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని బీఆర్ఎస్ నల్లగొండ అభ్యర్థి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంఎన్ఆర్ గార్డెన్‌లో సోమవారం నిర్వహించిన పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడారు. సీఎం కేసీఆర్ చేనేత సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. మూడోసారి అధికారంలోకి రాగానే బట్టలపై జీఎస్టీ ఎత్తివేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. 20 ఏండ్ల కోమటిరెడ్డి పాలనలో పద్మశాలీలకు చేసింది ఏమిలేదని పద్మశాలీ సంఘ నేతలు తెలిపారు. ఈసందర్భంగా పద్మశాలి సంఘం నాయకులు ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. కార్యక్రమంలో రాపోలు దత్తా గణేశ్, జెల్లా భిక్షం, లింగయ్య, ధనలక్ష్మీవెంకన్న, మిర్యాల యాదగిరి,చెరుపల్లి శ్రీనివాస్, జయప్రకాశ్, సుధాక పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఓటు వినియోగించుకునేలా చూడాలి

- కేంద్ర ఎన్నికల పరిశీలకులు విజయసింగ్ మీనా, వినీత్ ఖన్నా



సమావేశంలో పాల్గొన్న కేంద్ర ఎన్నికల పరిశీలకులు

నీలగిరి, నవంబర్ 27: అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకొనేలా సిబ్బంది తమ విధులు నిర్వర్తించాలని కేంద్ర ఎన్నికల స్పెషల్ పోలీసు పరిశీలకులు విజయ్‌సింగ్ మీనా, వినీత్ ఖన్నా సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో వారు ఎస్పీ కె.అపూర్వరావుతో కలిసి కేంద్ర పారామిలటరీ బలగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ రోజు శాంతి భద్రతలకు భంగం కలగకుండా అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. అనంతరం ఎస్పీ అపూర్వరావు మాట్లాడుతూ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడానికి తీసుకున్న చర్యలను అధికారులకు వివరించారు.సమావేశంలో నల్లగొండ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, కేంద్ర పారామిటలరీ బలగాల అధికారులు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే కంచర్లను భారీ మెజార్టీతో గెలిపించండి

- బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి

నల్లగొండ, నవంబర్ 27: ఈ నెల 30న నల్లగొండకు జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి కోరారు. నల్లగొండ 48వ వార్డు లో సోమవారం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో పాల్గొని ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ యమా కవితా దయాకర్, కాలనీ అధ్యక్షుడు నాంపల్లి మనోహర్, కట్టా శ్రీనివాస్, పంతంగి లింగయ్య, పగిళ్ల రాము, కాలనీ వాసులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ విస్తృత ప్రచారం

నల్లగొండ రూరల్ : బీఆర్ఎస్ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేప వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు బకరం వెంకన్న, గాదె రాంరెడ్డి, సర్పంచ్ భోదనపు సరస్వతి వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ గుండాల సతీశ్ పాల్గొన్నారు.


నల్లగొండ 48వ వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న చాడ కిషన్ కిషన్ రెడ్డి